జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

బోథ్, అక్టోబర్ 10 : జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న ఘటన బోథ్‌లో చోటు చేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. బోథ్‌లోని ఎస్సీ కాల నీకి చెందిన తలారి భూమన్న(52) భార్య నాలుగు సంవ త్సరాల క్రితం మృతి చెందింది. నాలుగేళ్లుగా దికొండ రాజన్న ఇంట్లో భూమన్న అద్దెకు ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. సహాయ పడేవాళ్లు ఎవరు లేక జీవి తంపై విరక్తిచెంది గురువారం ఇంట్లో ఫ్యాన్ రాడ్‌కు దోతితో ఉరి వేసుకున్నాడు. పక్కన అద్దె ఇంట్లో మహిళ ఇంటి యజమాని దికొండ రాజన్నకు సమాచారం ఇవ్వగా వచ్చి చూసే సరికి అప్పటికే మృతి చెంది ఉన్నాడు. భూమన్న కొడుకు రాజేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

బోథ్, అక్టోబర్ 10 : బోథ్‌లోని మార్కండేయ గల్లీలోని బహిరంగ ప్రదేశంలో బుధవారం రాత్రి పేకాటాడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కు మార్ తెలిపారు. పేకాట రాయుళ్ల నుంచి రూ.6900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడి మృతి

వాంఖడే జితేందర్(ఫైల్)

బేల, అక్టోబర్ 10 : మహారా ష్ట్రలో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బేల మండలం మాంగ్రూడ్ గ్రామానికి చెందిన వాంఖడే జితేందర్ (22) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం.. మాంగ్రూడ్ గ్రామానికి చెందిన జితేందర్ మహారాష్ట్రలోని కేలాపూర్ జగదాంబ మాత దర్శనానికి ద్విచక్రవాహనంపై వెళ్లాడు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని పాండ్రక్వాడ- పిప్రి గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

ఆదిలాబాద్ జిల్లాలో వర్షం

ఎదులాపురం/తాంసి/ఇంద్రవెల్లి, అక్టోబర్ 10 : ఆది లాబాద్, తాంసి మండలం కప్పర్ల, జామిడి, పొన్నారి, హస్నాపూర్, గిరిగాం, పాలోడి, బండల్ నాగాపూర్, హస్నాపూర్, ఇంద్రవెల్లి మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. తాంసి మండలంలో పంట పొలాల్లో ఆరబోసిన సోయాబీన్ తడిసి ముద్దయింది. దీంతో పంట నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఈ వర్షం పత్తి పంటలకు మేలు జరుగుతుందని ఇంద్రవెల్లి మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

బోథ్, అక్టోబర్ 10 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్ల లకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో జీవన్ రెడ్డి సూచించారు. గురువారం మర్లపెల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. బియ్యం నాణ్యత, బాలా మృతం ప్యాకెట్లు, కోడి గుడ్లను పరిశీలించారు. పరిసరా లను సందర్శించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కాశీరాం, కారోబార్ రఘు ఉన్నారు.

మానసిక ఒత్తిడికి గురికావద్దు

ఎదులాపురం, అక్టోబర్ 10 : కాలానికి అనుగుణంగా మార్పు సహజమని, వాటిని అలవర్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు అన్నారు. ఆదిలా బాద్‌లోని న్యాయస్థాన ప్రాంగణంలో గురువారం మాన సిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఉద్యోగులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు మాట్లాడుతూ డిప్రెషన్‌కు గురైనప్పుడు చెడు అలవాట్లకు బానిసకా కుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ప్రమీలజైన్, సుర్యవార్ మంజుల, డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భోనగిరి సౌజన్య పాల్గొన్నారు.

పంచాయతీకి సంపదను సృష్టించాలి

దిలావర్‌పూర్, అక్టోబర్ 10 :గ్రామ పంచాయతీల్లో సంప దను సృష్టించేందుకు గాను వర్మీకంపోస్టును తయారు చేసి దానిని రైతులకు విక్రయించాలని ఎంపీవో గోవర్ధన్ సూచించారు. కాల్వతండా, కాల్వ గ్రామ పంచాయతీల్లో సెగ్రిగేషన్ షెడ్డులో తయారు చేస్తున్న వర్మీకంపోస్టును పరి శీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు ఉన్నారు.

ఒకే గ్రామంలో ఐదుగురికి ఉద్యోగాలు

ఉపాధ్యాయ నియామక పత్రాలతో పొన్నారి అభ్యర్థులు

తాంసి, అక్టోబర్ 10 : పొన్నారి గ్రామానికి చెందిన చెందిన ఐదుగురు ఉపాధ్యాయ కొలువులకు ఎంపిక య్యారు. గ్రామానికి చెందిన బస మహేశ్, కేమ పొచ్చన్న, కస్తూరి ప్రశాంత్, దాసరి పూజ, నందిని ఎస్జీటీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఒకే ఊరి నుంచి ఒకే నోటిఫికేషన్‌లో ఐదు గురు కొలువులు సాధించడంతో గ్రామస్తులు వారిని అభి నందించారు.

ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 10 : నిర్మల్‌లోని జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైక్రియాటిస్ట్ అల్లాడి సురేశ్ మానసిక ఒత్తిడికి గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలను న్యాయవాదులకు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, జిల్లా వైద్యాధికారి రాజేందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఈదుల్లాసావర్గాం చెరువులో కనువిందు చేస్తున్న కలువ పూలు

కలువ పూల కనువిందు..

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పునరుద్ధరణతో స్వచ్ఛమైన జలంతో నిండుగా ఉన్న తాంసి మండలం ఈదుల్లాసావర్గాం పురాతన చెరువు ఇప్పుడు రైతులు, మత్స్యకారులకు ఉపాధి వనరు అయింది. నిండుగా ఉన్న చెరువులో తెల్లకలువల నడుమ అక్కడకక్కడ ఉన్న గులాబీ రంగు కలువలు విరి విగా పూసి మరింత శోభనిస్తున్నాయి . ఆదిలాబాద్- కరంజి(టీ) మార్గంలో ప్రయాణించేవారు అక్కడ ఆగి కొద్ది నిమిషాలు ఈ అందాలు ఆస్వాదిస్తున్నారు.

-ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్, అక్టోబర్ 10

విపత్తు నివారణకు ప్రాతినిధ్యం వహించాలి

జైనథ్, అక్టోబర్ 10 : ఆదిలాబాద్ జిల్లాలో విపత్తు నివారణకు ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రాతినిధ్యం వహించాలని డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం జైనథ్‌లో సోయా కొను గోలు కేంద్రం ప్రారంభం అనంతరం రైతులు ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి మాట్లా డారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 మంది పిడు గుపాటుకు మరణించగా బాధిత కుటుంబా లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదన్నారు. ఆపద్బంధు పథకాన్ని అమలు చేయడంతో పాటు రైతు బీమా పథకం ద్వారా మృతి చెందిన కుటుం బాలకు ఆర్థిక సాయం అందించే విధంగా ఎమ్మెల్యే చొరవ చూపాలన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డి రుకేశ్ రెడ్డి, అశోక్ రెడ్డి, బద్ధం సురేశ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

గుడిహత్నూర్, అక్టోబర్ 10 : గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు ప్రస్తుత స్థితిగతుల రికార్డుల నిర్వహణ, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్ గది, పరిసరాలను పరిశీలిం చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా సిబ్బంది విధులు నిర్వర్తిస్తూ బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సైబర్‌క్రైమ్ మోసా లపై పల్లెలలోప్రజలకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐ ఇమ్రాన్ సయ్యద్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

రైతుల సౌలభ్యం కోసం గోదాం ఏర్పాట్లు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 10 : రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం గోదాములను ఏర్పాటు చేస్తున్నదని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో రూ.48 లక్షల 89 వేలతో నిర్మించిన నూతన గోదాం భవనాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు వీటిని వినియోగించుకోవాలన్నారు. ధాన్యం, విత్తనాలు, ఎరువుల నిల్వ ఉంచడానికి ఖానా పూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వ ర్యంలో ఈ గోదాంను నిర్మించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, దయానంద్, చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీనివాస్, , నరేందర్, రైతులు పాల్గొన్నారు.

మాలీ సంఘం జెండా పండుగ

ఎదులాపురం, అక్టోబర్ 10: మాలీల ఉద్యమ పతాకమైన మాలీ సంఘం జెండా పండుగ వారోత్సవాలను ఆదిలాబాద్‌లోని టీచర్స్ కాలనీలోని పూలే గెస్ట్‌హౌస్‌లో అఖిల భారతీయ మాలీ మహా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవే శారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సుకు మార్ పెట్కులే, మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, జిల్లా అధ్య క్షుడు విజయవాడగురై, మాలీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, అంబేకర్, కార్యవర్గ సభ్యులు, పట్టణాధ్యక్ష, కార్యదర్శులు శ్రీను ఆచారి, సుభాష్ షిండే , తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు చేయూతగా కల్యాణలక్ష్మి

- **తులం బంగారం ఎక్కడా?**
- **బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్**

తలమడుగు : లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తలమడుగు, అక్టోబర్ 10: పేదింటి ఆడబిడ్డల పెండ్లి కోసం కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టిందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించడానికి కొత్త ప్రయత్నాలు చేస్తున్నారని మండిప డ్డారు. కల్యాణ లక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ప్రజలు ఆడుగుతున్నారన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో ప్రతి ష్ఠించిన దుర్గామాతను, కొత్తూర్ గ్రామంలో నవయువ దుర్గా మండలిలో వారు ప్రతిష్ఠించిన దుర్గాదేవిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్, మండల కన్వీనర్ తోట వెంకటేశ్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీ డీవో చంద్రశేఖర్, ఏఎస్‌వో దయాకర్, ఎంపీవో సుధీర్ రెడ్డి, దయాకర్, అభిరాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లా, ప్రసూన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, మహిళా నాయకులు సునీతా రెడ్డి, పల్లవి పాల్గొన్నారు.

గుడిహత్నూర్, అక్టోబర్ 10 : కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీ మర చిపోయారా? ప్రజల తరపున మరో సారి అడుగుతున్నా నని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం గుడిహత్నూర్‌లోని తహసీల్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను మరచిపోయిందని ఆరోపించారు. కేసీ ఆర్ పాలనలో ఉన్నా పథకాలే అమలు చేస్తున్నారని తులం బంగారం ఊసేలేదన్నారు. కార్యక్రమంలో తహ సీల్దార్ కవితారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమ ల్‌గౌడ్, మాజీ ఎంపీపీ న్యాను, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, భీంరావ్, మాధవ్, గజానంద్, గుణవంత్‌రావ్, ప్రకాశ్, రాహూల్, సుశీల్, రావణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తాంసి(భీంపూర్), అక్టోబర్ 10 : మండల కేంద్రానికి చెందిన మినుసింగ్‌కు సీఎంఆర్ఎఫ్ కింద రూ.60 వేలు మంజూరయ్యాయి. నేరడిగొండలోని నివాసంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నేరడిగొండ, అక్టోబర్ 10 : తేజాపూర్, కుమారి గ్రామాల్లో కొలువుదీరిన దుర్గామాత మండపాల వద్ద బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, భక్తులు మంగళ హారుతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నేరడిగొండ, ఇచ్చోడ ఎంపీపీలు రాథోడ్ సజన్, ప్రీతమ్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీ నర్ కృష్ణారెడ్డి, శివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, నాయ కులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

నేరడిగొండ, అక్టోబర్ 10 : ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన తేజాపూర్ గ్రామానికి చెందిన సాయి కుమార్, వడూర్ గ్రామానికి చెందిన విద్యాసాగర్, శివకుమార్, సుమన్‌ను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సన్మానించారు. మాజీ జడ్పీటీసీ పండరి, నాయకులు భూషణ్ పాల్గొన్నారు.

సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బేల: సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్

బేల/జైనథ్, అక్టోబర్ 10 : ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. గురువారం బేల మార్కెట్ యార్డు లో, జైనథ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్క్‌ఫెడ్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సోయా పంటను దళారులకు అమ్మకుండా మార్కెట్‌కు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా రూ.2 లక్షల రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన సోయా పంటను దసరా పండుగ తర్వాత కొనుగోలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బేలలో మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ విలాస్ పటేల్, పీఏసీఎస్ చైర్మన్ బాలచందర్, జితేందర్, వైస్ చైర్మన్లు, మార్కెట్ కార్యదర్శి మధుకర్, మార్క్‌ఫెడ్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు రూపేశ్ రెడ్డి, ఇంద్రశేఖర్, దత్త నిక్కం, గణేశ్, నవీన్, హరీశ్, సుదర్శన్, జైనథ్‌లో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి మధుకర్, సొసైటీ సీఈవో గంగన్న, బీజేపీ మండలాధ్యక్షుడు రాకేశ్ రెడ్డి, ఉప సర్పంచ్ రాకేశ్ రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మూడు నెలల బాబుకు అరుదైన ఆపరేషన్

శస్త్రచికిత్స తర్వాత బాబును చూపుతున్న వైద్యులు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 10 : ఆదిలా బాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామానికి చెందిన పూజిత ప్రవీణ్‌ల మూడు నెలల బాబుకు కిడ్నీ మూత్ర నాలం మధ్యలో పీయూజే(పెల్వి యూరెటర్ జంక్షన్) వద్ద వాపు సమస్యతో బాధపడుతు న్నాడు. చికిత్స నిమిత్తం పలు దవాఖానలు తిరిగారు. వ్యాధి నయం కాకపోవడంతో నిర్మ ల్‌లోని స్వప్న మల్టీ స్పెషాలిటీ దవాఖానకు వచ్చారు. వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేశారు. పిల్లల శస్త్రచికిత్స నిపుణుడు లీలాకు మార్, జనరల్ సర్జన్ నాలం శశికాంత్, కిడ్నీ శస్త్ర చికిత్స నిపుణుడు మల్లేశ్ కలిసి బాబుకు గురువారం ఆపరేషన్ చేయగా విజయవంత మైంది. హైదరాబాద్ వంటి నగరాలలోని కార్పోరేటు దవాఖానలలో చేసే శస్త్ర చికిత్సలు నిర్మల్‌లో చేయడం పట్ల తల్లిదండ్రులు ఆనం దాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి వైద్య సేవలను జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శశికాంత్ సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 10 : ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్య పరీక్ష ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్ అన్నారు. ప్రపంచ నేత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అంజి గ్రామంలో ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్య పరీక్ష ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 40 మందికి కంటి పరీక్షలు చేయగా 25 మందికి కంటి సమ స్యలు ఉన్నట్లు గుర్తించారు. వీరిని మెరుగైన వైద్య పరీక్షలు చేసేందుకు జిల్లా కేంద్రంలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్య పరీక్ష ఇన్స్టిట్యూ ట్‌కు పంపించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు లోఖండే విలాస్, ఉప్పరి శ్యామ్, గ్రామపటేల్ దశరథ్, కారోబారి గణేశ్, ఆశ కార్యకర్త బేలే లలిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ట్యాంకులో వానర కళేబరం

నిర్వహణలోని మిషన్‌భగీరథ ట్యాంకు

ట్యాంకులో వానర మృతదేహం

కుభీర్, అక్టోబర్ 10 : కుభీర్ మండలం నిగ్వ గ్రామంలోని మిషన్ భగీరథ నీటి ట్యాంకులో రెండు వానర కళేబరాలను గ్రామస్తులు గుర్తించారు. గత కొద్ది రోజులుగా పంచాయతీ అధి కారులు, మిషన్ భగీరథ సిబ్బంది ఈ ట్యాంకును శుభ్రం చేయించక పోవడం, అదే నీటిని సరఫరా చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని యువకులు బుధవారం అటు వైపుగా వెళ్తూ ట్యాంకు ఎక్కి పరిశీలించగా విషయం బయటపడింది. వారం రోజుల క్రితమే ఈ వానరాలు అందులో పడి మృతి చెంది ఉంటాయని గ్రామ ప్రజలు భావిస్తున్నారు. కాగా అప్పటిక ప్పుడు కుళ్లిన మృత కళేబరాలను యువకులు అందులో నుంచి బయటకు తీశారు. ఈ విష యమై పంచాయతీ కార్యదర్శికి ఫోన్‌లో సంప్ర దించగా అందుబాటులో లేరు.

దండారి ఉత్సవాలకు నిధులు ఇవ్వాలి

ఉట్నూర్‌రూరల్, అక్టోబర్ 10: ఖానా పూర్ నియోజకవర్గంలోని ఆదివాసీ గ్రామాల్లో నిర్వహించే దండారీ ఉత్సవా లకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించారు. అలాగే బీఈడీ కళాశాలలో అధ్యాపకుల నియామకం, నూతన రాయిసెంటర్ల భవ నాల మంజూరు, పెండింగ్ ఈజీఎస్ బిల్లుల విడుదల సమస్యలను విన్నవిం చారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

ఉట్నూర్‌లో ఆర్ఎస్ఎస్ ర్యాలీ

ఉట్నూర్, అక్టోబర్ 10: ఉట్నూర్ డివి జన్ కేంద్రంలో శుక్రవారం ఆర్ఎస్ఎస్ ర్యాలీ తీశారు. స్థానిక హనుమాన్ ఆలయం నుంచి జగ్జీవన్ చౌక్‌ల మీదుగా పదాచలనం నిర్వహించారు. అలాగే పదా చలనం సందర్భంగా ఉట్నూర్ ఎస్ఐ మనోహర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ ఎస్ ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

ఎదులాపురం, అక్టోబర్ 10 : మావల మండలం కేఆర్‌కే కాలనీలో నివాసముండే సుల్తా నాబేగం (47) కొన్నేళ్లుగా క్షయ, హేర్నియాతో బాధపడుతోంది. బుధవారం రాత్రి భోజనాలు చేశాక రాత్రి భార్యభర్తలు నిద్రించారు. భర్త అబ్దుల్ హకీం గురువారం ఉదయం లేచి చూసే సరికి ఆమె ఉరి వేసుకొని మృతి చెందింది. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందిం చారు. ఆమె అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి కుమారుడు అబ్దుల్ నజీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

బైంసా, అక్టోబర్ 10 : బైంసాలోని శివాజీనగర్‌కు చెందిన శాబంతుల సుదర్శన్(32) అదృశ్యమైనట్లు ఎస్ఐ ఎండీ గౌసుద్దీన్ తెలిపారు. స్థానికంగా ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్‌గా పని చేస్తున్న సుదర్శన్ గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతేగాక తాను చనిపోతున్నానని, తన చావుకు ఎవరూ కారణం కాదంటూ లేఖ రాసి ఇంట్లో వదిలి వెళ్లాడు. దీంతో ఆందోళన చెందిన అతని భార్య అశ్విని పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పండుగలను ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలి

బైంసా, అక్టోబర్ 10 : పండుగలను ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల అన్నారు. గురువారం ఎస్పీ జానకి షర్మిలను బైంసా హిందూ ఉత్సవ సమితి సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఉత్సవ సమితి సభ్యులు ఆదివారం జరిగే దుర్గామాత నిమజ్జన శోభా యాత్ర ప్రారంభించాలని అంతేగాకుండా భారీ బందో బస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందులో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండెపు కాశీనాథ్, దత్తాత్రి, సభ్యులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథపై ముగిసిన శిక్షణ

ముథోల్, అక్టోబర్ 10: తరోడా గ్రామంలోని రైతు వేదికలో నాలుగు రోజుల నుంచి ముథోల్, బాసర మండలాలకు చెందిన 60 మంది మల్టీపర్పస్ వర్కర్స్‌కు మిషన్ భగీరథ ఇబ్బందులపై నిర్వహించిన శిక్షణ గురువారం ముగిసింది. కార్యక్రమంలో ఎంపీడీవో శివ కుమార్ హాజరై మాట్లాడుతూ మిషన్ భగీరథ ఇబ్బందులను త్వరితగతిన పూర్తి చేయడానికి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాసర ఎంపీడీవో అశోక్ కుమార్, ఏఈఈ అరుణ్ కుమార్, తానూర్ ఏఈఈ పృథ్వీ, బాసర ఎంపీవో గంగాసింగ్ పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రిన్నోవేషన్ ఆఫ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం

లోకేశ్వరం, అక్టోబర్ 10 : కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రిన్నోవేషన్ ఆఫ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరగకుండా ఎప్పటికప్పుడు నీటి సరఫరా జరగాలని ఆదేశిస్తూ రేనోవేషన్ కోసం రూ.1.42 లక్షలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ కనకాపూర్ చైర్మన్ రాజారెడ్డి, బైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్ బాబు, ఇరిగేషన్ డిపార్టుమెంట్ డీఈ, జేఈలు రైతులు, మండల నాయకులు పాల్గొన్నారు.

దివ్యా